

ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల గడువు పెంపు

భీమ్‌గల్, డిసెంబరు 24(ఆంధ్రజ్యోతి): పట్టణ కేంద్రంలోని బోయిగల్లీలో జడ్పీహెచ్ఎస్‌లో ఓపెన్ స్కూల్ ద్వారా పదో తరగతి, ఇంటర్మీడియేట్ ప్రవేశాలకు ఈ నెల 30వరకు గడువు పెంచినట్లు ఎంఈవో స్వామి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ ద్వారా విద్యనభ్యసిం చాలనుకునే విద్యార్థులు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. పూర్తి వివరాలకు 9491534015, 994802804నెంబర్‌లో సంప్రదించాలని ఎంఈవో తెలిపారు.



ఎస్సారెస్పీ ఆయకట్టుకు నేటి నుంచి సాగునీరు

- కాకతీయ, లక్ష్మి కాలువల ద్వారా ఆయకట్టుకు నీటి విడుదల చేయనున్న నేతలు
- ఏప్రిల్ 8 వరకు సాగునీరు అందించేందుకు నిర్ణయం
- ఆన్ ఆఫ్ పద్ధతిలో నీటి విడుదల కొనసాగించనున్న ప్రాజెక్టు అధికారులు



నిజామాబాద్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి ఆయకట్టుకు బుధవారం నుంచి సాగునీటిని విడుదల చేయనున్నారు. ప్రాజెక్టు పరిధిలోని దిగువ మానేరు ఎగువన ఉన్న మొత్తం ఆయకట్టుకు సాగునీటిని అందించనున్నారు. కాకతీయ, లక్ష్మి, సరస్వతి కాలువలతో పాటు ఎత్తిపోతల పథకాల ద్వారా యాసంగిలో సాగుకు అందించేందుకు ఏర్పాట్లు చేశారు. ఆన్ ఆఫ్ పద్ధతిలో నీటిని విడుదల చేయనున్నారు. సరస్వతి, ఎత్తిపోతల పథకాలకు మరో రెండు రోజుల్లో విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. నిర్ణయించిన ఆరులక్షలకు పైగా ఎకరాలకు సాగునీరు అందించేందుకు 68టీఎంసీల వరకు నీటిని వినియోగించనున్నారు. ఆయా కాలువల ఆయకట్టును బట్టి నీటిని అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రైతులు కూడా నీటిని పొదుపుగా వాడుకోవాలని ఎస్సారెస్పీ అధికారులు సూచిస్తున్నారు. ప్రాజెక్టు నుంచి వచ్చే సంవత్సరం ఏప్రిల్ 8 వరకు నీటిని ఏడు విడతల్లో అందించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రాజెక్టులో పూర్తిస్థాయిలో నీటిమట్టం

శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో ప్రస్తుతం పూర్తిస్థాయిలో నీటిమట్టం ఉంది. ప్రాజెక్టులో 1091 అడుగులకు గాను 1090.90 అడుగుల నీళ్లు ఉన్నాయి. ప్రాజెక్టులో పూర్తిస్థాయి కెపాసిటీ 80.5 టీఎంసీలకు గాను ప్రస్తుతం 80.053 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. ప్రాజెక్టులో పూర్తిస్థాయిలో నీళ్లు ఉండటం వల్ల ఈ దఫా మొత్తం ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు నిర్ణయించారు. యాసంగిలో ప్రాజెక్టు పరిధిలో సాగు చేసే ఆయకట్టుకు ఈ నీటిని అందించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. కరీంనగర్‌లోని ఎల్ఎండీకి ఎగువన ఉన్న మొత్తం ఆయకట్టుకు ఈ సాగునీరును అందించనున్నారు. ప్రాజెక్టు పరిధిలో 68 టీఎంసీల నీటిని ఈ యాసంగి సాగుకు వినియోగించనున్నారు.

ఆయకట్టుకు అధికంగా సాగునీరు

కాకతీయ కాలువ ద్వారా ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించనున్నారు. ఈ యాసంగిలో వచ్చే సంవత్సరం ఏప్రిల్ 8 వరకు ఈ కాలువ పరిధిలోని ఆయకట్టుకు సాగునీరును విడుదల చేయనున్నారు. కాలువ పరిధిలో ఎల్ఎండీ ఎగువన రెండు జోన్‌లుగా విభజించారు. కాకతీయ పరిధిలోని డి-5 నుంచి డి-53 వరకు ఒక జోన్‌గా విభజించి ఆన్ ఆఫ్ పద్ధతిలో ఎనిమిది రోజుల పాటు సాగునీరు అందించి ఏడు రోజులు నిలిపివేయనున్నారు. రెండవ జోన్ డి-54 నుంచి డి-94 వరకు సాగునీటిని అందిస్తారు. కాకతీయ కాలువ పరిధిలో ఈ యాసంగిలో మొత్తం 4లక్షల 25వేల ఎకరాల వరకు సాగునీరు అందించనున్నారు. నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల పరిధిలోని ఆయకట్టుకు ఈ నీటిని విడుదల చేయనున్నారు. ఈ ఆయకట్టు పరిధిలో వేసే పంటల కోసం 105 రోజుల పాటు ఈ నిటి విడుదలను కొనసాగించనున్నారు. ఆయకట్టు పరిధిలో జోన్‌లుగా విభజించి ఆన్ఆఫ్ పద్ధతిలో నీటిని అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. రైతులు ప్రస్తుతం నారుమళ్లను సిద్ధం చేయడంతో పాటు కాకతీయ కాలువ పరిధిలో నాట్లు వేస్తుండటం వల్ల ఈ నీటి విడుదలను చేసేందుకు నిర్ణయించారు. ప్రాజెక్టు నుంచి లక్ష్మి కాలువకు 3.2 టీఎంసీల నీటిని వినియోగించనున్నారు. కాలువ పరిధిలోని ఆయకట్టుకు కూడా నేడు నీటిని విడుదల చేయనున్నారు. కాకతీయ కాలువ లాగానే లక్ష్మి కాలువ ఆయకట్టుకు కూడా వచ్చే సంవత్సరం ఏప్రిల్ 8 వరకు నీటి విడుదల కొనసాగించనున్నారు. సరస్వతి కాలువకు 7.2 టీఎంసీల నీళ్లు, గుత్ప అలీసాగర్‌కు 3.5 టీఎంసీల నీళ్లు, సదర్‌మాట్‌కు మూడు టీఎంసీల నీళ్లు, వరద కాలువకు మూడు టీఎంసీల నీటిని అందించేందుకు నిర్ణయం తీసుకున్నారు. వీటితో పాటు ప్రాజెక్టు పరిధిలో ఉన్న ఎత్తిపోతల పథకాలకు 2.8 టీఎంసీల నీళ్లను వినియోగించే విధంగా నిర్ణయం తీసుకున్నారు. మిగతా నీటిని తాగునీటికి వినియోగించుకునే విధంగా అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ప్రాజెక్టు పరిధిలో ఆయకట్టు సాగు మొదలు కావడంతో ఈ నీటి విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో పూర్తిస్థాయిలో నీళ్లు ఉండటం వల్ల బుధవారం ఈ నీటి విడుదల కొనసాగిస్తున్నారు. ఈ నీటి విడుదల కోసం ఎస్సారెస్పీ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌లు మానాల మోహన్‌రెడ్డి, ఈరవత్రి అనిల్, అన్వేష్‌రెడ్డిలు, నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్‌రెడ్డిలు హాజరుకానున్నారు. ఎస్సారెస్పీ పరిధిలో ఉన్న నీటి నిల్వలకు అనుగుణంగా ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో ఈ నీటి విడుదలను చేస్తున్నామని ఎస్సారెస్పీ ఎస్ఈ శ్రీనివాసగుప్త, ఈఈ చక్రపాణి, ఏఈ రవిలు తెలిపారు. రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆన్ ఆఫ్ పద్ధతిలో నీటి విడుదలను కొనసాగిస్తామని వారు తెలిపారు.

విద్యార్థినులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

- మెనూ ప్రకారం భోజనం అందించాలి
- కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, ఆర్డీవో

ఆర్మూర్‌రూరల్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు అందుబాటులో ఉంటూ పాఠశాల నిర్వహణ పర్యవేక్షించి విద్యా ర్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఆదేశించారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యాలయాన్ని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు తనిఖీ చేశారు. మెనూకు అనుగుణంగా ఆహార పదార్థాలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను పరిశీలించారు. ఆహార పదార్థాలు, సరుకులు, కూరగాయలు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సరుకులను స్టీల్ డబ్బాలో నిల్వ ఉంచి తప్పని సరిగా మూతలు బిగించాలని అన్నారు. కూరగాయలు, ఇతర సరుకులను నేలపై ఉంచవద్దన్నారు. నాసిరకం బియ్యం, ఆహార పద్ధారాలు, కూరగాయలను సరఫరా చేస్తే అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. పర్యవేక్షణ అధికారి ఎక్కడ ఉన్నారని కలెక్టర్ ప్రశ్నించగా సమ్మెలో పాల్గొంటున్నారని ఉపాధ్యాయునులు సమాధానం చెప్పారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రాజాగౌడ్, తదితరులు ఉన్నారు.

ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభం

- జెండా ఊపి బస్సులను ప్రారంభించిన ఈడీ

సుభాష్‌నగర్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): నూతన ఎలక్ట్రిక్ బస్సులను కరీంనగర్ ఈడీ ఖుష్రోషాఖాన్ ప్రారంభించారు. నగరంలోని డిపో-2 కార్యాలయంలో నూతనంగా వచ్చిన ఐదు ఎలక్ట్రిక్ బస్సులను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో 13బస్సులు ప్రారంభించామని మరో ఐదు బస్సులు ఈ రోజు ప్రారంభించామని తెలిపారు. వారంలో మరో 20 బస్సులను సైతం ప్రవేశపెట్టనున్నట్లు ఈడీ తెలిపారు. వీటిని జేబీఎస్ రూట్‌లోనే కాకుండా నిజామాబాద్ నగర బస్టాండ్ నుంచి నిర్మల్, భైంసా తదితర రూట్‌లలో నడపనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రీజియన్ మేనేజర్ జ్యోత్స్న, డీవీఎంలు శంకర్, సరస్వతి, డిపో మేనేజర్లు సాయన్న, అసిస్టెంట్ మేనేజర్ తిరుపతి, ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

అసెంబ్లీ సమయాన్ని వృథా చేస్తున్నారు

- ప్రజా సమస్యలు పక్కదారి
- అనవసర విషయాలపై చర్చ
- బీఆర్ఎస్, కాంగ్రెస్ తోడు దొంగలుగా వ్యవహరించి ప్రజలను మోసం చేస్తున్నారు
- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

8

పసుపు రైతులను మోసగించిన బీజేపీ నాయకులు

● విత్తనాభివృద్ధి సంస్థ రాష్ట్ర చైర్మన్ అన్వేష్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న విత్తనాభివృద్ధి సంస్థ రాష్ట్ర చైర్మన్ అన్వేష్‌రెడ్డి

ఆర్మూర్‌టౌన్, డిసెంబరు24(ఆంధ్రజ్యోతి): పసుపుబోర్డు తీసుకువస్తామని పసుపు రైతులను బీజేపీ ఎంపీ అర్వింద్, ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డిలు మోసం చేస్తున్నారని విత్తనాభివృద్ధి సంస్థ రాష్ట్ర చైర్మన్ అన్వేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని విత్తనాభివృద్ధి సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అన్వేష్‌రెడ్డి మాట్లాడుతూ నెల రోజుల్లో పసుపు పంట చేతికందుతుందని, బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలు పసుపుబోర్డు ఊసెత్తడంలేదని, గడిచిన ఐదేళ్ల పాలనలో బాండ్‌పేపర్ రాసిచ్చిన ఎంపీ అర్వింద్ పసుపుబోర్డు కన్న స్పైసెస్ బోర్డు మిన్నఅంటూ ప్రచారం చేసుకున్నాడని, గత ఎన్నికల్లో దేశ ప్రధాని మోదీతో పసుపుబోర్డు ప్రకటన చేయించి ఏడాది గడిచిన పసుపుబోర్డు ఊసెత్తడంలేదని ఆయన ఆరోపించారు. ఒక్కో రైతు ఒక్కో ధరకు పసుపు అమ్ముకుంటున్నారని, ధర పెరిగినప్పుడు బీజేపీ నాయకులు క్షీరాభిషేకాలు చేస్తున్నారని, నష్టపోయిన రైతు గురించి ఆలోచించడం లేదని, పసుపుబోర్డు ఎక్కడ ఏర్పాటు చేస్తారో తెలియని పరిస్థితుల్లో రైతులు ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పసుపుబోర్డు ఏర్పాటు కోసం భూమి కేటాయించి నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. పసుపు రైతు నష్టపోకుండా మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబాగౌడ్, వైస్‌చైర్మన్ ఇట్టెం జీవన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, కిసాన్‌మోర్చ పట్టణ అధ్యక్షుడు బోడమీది బాల కిషన్, ప్రమోద్, బట్టు శంకర్, పాషా, తదితరులు పాల్గొన్నారు.

ఒకరికి రెండు రోజుల జైలుశిక్ష

నవీపేట,డిసెంబరు24(ఆంధ్రజ్యోతి): మద్యం తాగి బైక్ నడిపిన వ్యక్తికి కోర్టు రెండు రోజుల జైలుశిక్ష విధించిందని ఎస్‌ఐ వినయ్ తెలిపారు. మండలంలోని యంచకు చెందిన కొత్తపల్లి శ్రీకాంత్ అనే యువకుడు ఈ నెల 5న నవీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి బైక్ నడుపుతూ వెళ్తుండగా పోలీసులు నిర్వహించిన డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడ్డాడని అన్నారు. నిందితుడిని మంగళవారం కోర్టులో హాజరుపర్చగా స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ నూర్జహాన్ బేగం అతనికి రెండు రోజుల జైలుశిక్ష విధించడం జరిగిందని ఎస్‌ఐ తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవీపేట,డిసెంబరు24(ఆంధ్రజ్యోతి): మండలంలోని రాంపూర్‌కు చెందిన చిన్నోళ్ల పోశెట్టి(48) ఈ నెల 15న చెట్టు మీది నుంచి ప్రమాదవశాత్తు పడిపోవడంతో తీవ్రంగా గాయపడిన ఆయన చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. మృతుడు చిన్నోళ్ల పోశెట్టి మండల బీఆర్‌ఎస్ నాయకుడు. నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రూ.20వేలను పంపించగా స్థానిక నాయకులు బాధిత కుటుంబానికి అందజేశారు. అలాగే మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు నర్సింగ్‌రావు రూ.5వేల, రాంపూర్‌కు చెందిన గైని మోహన్ మరో రూ.5వేలను బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, తెడ్డు పోశెట్టి, సూరి బాబు, రమేష్ తదితరులున్నారు.

కోమన్‌పల్లిలో పేకాటరాయుళ్ల అరెస్టు

ఆర్మూర్‌టౌన్, డిసెంబరు24(ఆంధ్రజ్యోతి): మండలంలోని కోమన్‌పల్లి గ్రామశివారులో ఐదుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్టు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు. తెలిసిన సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడులు నిర్వహించగా ఐదుగురు పేకాటరాయుళ్లతో పాటు రూ.7040నగదు, ఐదు సెల్‌ఫోన్లు, నాలుగు బైక్‌లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు.

నేడు గన్నారంలో దేవతల విగ్రహాల ప్రతిష్ఠాపన

కోటగిరి,డిసెంబరు24(ఆంధ్రజ్యోతి): కోటగిరి మండలంలోని లింగాపూర్ పంచాయతీ పరిధిలో గల పీఎస్‌ఆర్ కాలనీలో బుధవారం గ్రామ దేవతల విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచ్ హన్మంతు తెలిపారు. గ్రామంలో పెద్ద పోచమ్మ, బొరడి పోచమ్మ విగ్రహాల ప్రతిష్ఠాపనకు ముఖ్య అతిథిగా డాక్టర్ బస్వలింగ అవదూత మహరాజ్ హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు.

అయ్యప్ప స్వామి ఆలయంలో మహాపడిపూజ

బోధన్‌రూరల్,డిసెంబరు24(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో మంగళవారం మహపడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురు స్వాములు, అయ్యప్ప స్వాములు స్వామియే అయ్యప్ప అంటూ భజనలు, కీర్తనాలు చేశారు. అనంతరం అయ్యప్ప స్వాములకు భిక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివాలయం కమిటీ చైర్మన్ హరికాంత్ చారి, లక్ష్మి, ఇంద్రజ, వంశీకృష్ణ చారి, లక్ష్మి, రాజు పటేల్, గురుస్వాములు, అయ్యప్ప స్వాములు, ఆలయ వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

బుక్ ఫెయిర్ కవి సమ్మేళం

వేల్పూర్, డిసెంబరు24(ఆంధ్రజ్యోతి): ఈనెల 25న హైదరాబాద్ ఎన్‌టీఆర్ గార్డెన్‌లో నిర్వహించనున్న హైదరాబాద్ బుక్ ఫెయిర్ కవి సమ్మేళనానికి ప్రముఖ కవి, వ్యాఖ్యత తెలుగు బాష ఉపాధ్యాయుడు, తెలంగాణ రచయిత సంఘం (తెరాసం) రాష్ట్ర ఉపాధ్యక్షుడు గణపురం దేవేందర్ ఎంపికయ్యారని రామన్నపేట చరిత్ర గ్రంథ రచయిత కంకణాల రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. నేడు జరిగే హైదరాబాదలో నిర్వహించనున్న ఓ కార్యక్రమంలో దేవేంధర్‌కు ఘనసన్మానం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆహ్వానం రావడం పట్ల కంకణాల రాజేశ్వర్, పలువురు రచయితలు, కవులు దేవేందర్‌ను అభినందించారు.

బీజేపీ బూత్ అధ్యక్షుల ఎన్నిక

దోమకొండ,(బీబీపేట) డిసెంబరు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని ముత్యంపేట్, చింతమాన్‌పల్లి గ్రామాల్లో బీజేపీ కార్యకర్తల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ముత్యంపేటల్‌లో 89వ బూత్‌కు దేవరాజ్, 90వ బూత్‌కు తిరుపతిరెడ్డి, 91వ బూత్‌కు బాల్‌రాజ్, చింతమాన్‌పల్లి గ్రామంలోని 87వ బూత్ అధ్యక్షులుగా జంగంపల్లి స్వామి, 88వ బూత్ అధ్యక్షులుగా సార్ల శేఖర్‌లు ఎన్నికైనట్లు కామారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ కుంట లక్ష్మారెడ్డి తెలిపారు. అలాగే బీబీపేట మండలంలోని ఉప్పర్‌పల్లి, మాందాపూర్‌లో గ్రామాల్లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఉప్పర్‌పల్లి గ్రామంలో 68వ బూత్ అధ్యక్షులుగా దోనేటి శేఖర్, 69వ బూత్ అధ్యక్షులుగా బాల్‌నర్సులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.మాందాపూర్‌లో 81వ బూత్‌కు చెన్నం మాల్లారెడ్డి, 82కు చింతకుంట లింగారెడ్డి, 83 కు శీలం శేఖర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆదేశానుసారం అన్ని గ్రామాల్లో అధ్యక్షులను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో నాయకులు నరేందర్, అంజల్‌రెడ్డి,మండలాధ్యక్షుడు మద్దూరి భూపాల్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు నత్తి గణేష్, నాయకులు గాజులపల్లి విఠల్‌రెడ్డి, రాయపల్లి సంతోష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నందిపేటలో అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం



నందిపేటలో అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



డొంకేశ్వర్‌లో ..

నందిపేట, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఆర్మూర్ బైపాస్ రోడ్డులో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహనికి మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు క్షీరాభిషేకం చేశారు. అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఏఐసీసీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెంట ఇంద్రుడు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్, నాయకులు సిలిండర్ లింగం, మజారోద్దీన్, వైఎస్ గంగాధర్, వెల్మల్ రాజేంధర్, ఎడ్డిగారి నిఖిల్, తుక్కన్న, జమీల్, భూమేష్, షైమద్ తధితరులు ఉన్నారు.

డొంకేశ్వర్: భారత రాజ్యంగా నిర్మాత బీఆర్.అంబేద్కర్‌ను అవహేళన చేసి మాట్లాడిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూమేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం డొంకేశ్వర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు అమిత్‌షా చేసిన వ్యాఖ్యాలకు నిరసనగా అంబేద్కర్ విగ్రహనికి క్షీరాభిషేకం చేసి నివాళులు అర్పించారు. హోంమంత్రిగా ఉండి చట్టాలను సక్రమంగా అమలు పర్చాల్సిన అమిత్‌షా అంబేద్కర్‌పై వ్యాఖ్యాలు చేయడం సరికాదని, వెంటనే హోంమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దేగం గంగారెడ్డి, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సుమన్, దత్తాపూర్ లిఫ్ట్‌చైర్మన్ వెంకటరమణ, శ్యామ్‌గౌడ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా దేశప్రజలకు క్షమాపణ చెప్పి ముక్కును నేలకు రాయాలని ఆర్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురకంటి చిన్నారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చేపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహనికి కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేసి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగా నిర్మాత బీఆర్.అంబేద్కర్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పార్లమెంట్ సాక్షిగా అనుచిత వ్యాఖ్యాలు చేయడం సరైన పద్ధతి కాదని, తన బాధ్యత మరిచి చౌకబారు మాటలు మాట్లాడడం సరికాదని, వెంటనే హోంమంత్రి పదవికి రాజీ నామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, మాజీఎంపీటీసీలు జన్నెపల్లి గంగాధర్, ఎలుక రంజిత్, సొక్కం సంజీవ్, సాయన్న, పోశెట్టి, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన చర్చిలు

బోధన్‌రూరల్,డిసెంబరు24(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలో క్రిస్మస్ వేడుకలకు చర్చిలు ముస్తాబయ్యాయి. బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్‌లో గల సీఎస్‌ఐ చర్చితో పాటు రాకాసిపేట్‌లోని పలు చర్చిలు ముస్తాబయ్యాయి. విద్యుత్తు దీపాల కాంతులతో విరజిల్లుతున్నాయి.

● బోధన్ ఆర్టీసీ డిపోలో క్రిస్మస్ వేడుకలు

బోధన్‌రూరల్,డిసెంబరు24(ఆంధ్రజ్యోతి): బోధన్ ఆర్టీసీ డిపోలో మంగళవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ శ్రీనివాస్ క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పండుగ విశిష్టతను వివరించారు. క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రావణ్, ఎస్‌టీఐ లక్ష్మణ్, అనంతయ్య, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ డిపోలో క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న దృశ్యం

ముప్కాల్: క్రైస్తవ మాత ఆరాధ్య దైవ మైన ఏసుక్రీస్తు జన్మదినం పురస్కరించుకొని క్రిస్మస్ వేడుకలను ఘనం గా క్రైస్తవ సోదరులు జరుపుకుంటున్నారు. ముప్కాల్, బాల్కొండ మండ లాల్లోని చర్చిలను రంగురంగుల విద్యుత్‌దీపాలతో అలంకరించారు. ప్రతీ ఇంటి ముందు చర్చిలపై మిరుమిట్లు, రంగురంగుల స్టార్‌లను ఏర్పాటు చేశారు. క్రైస్తవ వేడుకల్లో ప్రధానమైన క్రిస్మస్ చెట్టును చర్చిలో అలం కరించారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా మంగళవారం మండలంలోని కొత్తపల్లి గ్రామాల్లో క్రైస్తవ గీతాలు అలపిస్తూ గ్రామంలో ఊరేగింపు నిర్వ హించారు. పిల్లలు, పెద్దలు తేడా లేకుండా క్రైస్తవ గీతాలకు అను గుణంగా నృత్యాలు చేస్తూ క్రిస్మస్ తాత వేషాదారణలు చక్లెట్లు పంచారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలందరు సుఖసంతోషాలతో, ఆయురా రోగ్యాలతో ఉండాలని ఏసుప్రభును వేడుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

కమ్మర్‌పల్లి: ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా క్రైస్తవసోదరులు జరుపుకునే క్రిస్మస్ వేడుకలకు కమ్మర్‌పల్లి మండలంలోని క్రైస్తవసోదరులు సన్నద్ధమవుతున్నారు. మండలంలోని వివిధ గ్రామాలలోని చర్చీలలో బుధవారం ఉదయం 11 గంటలనుంచి ప్రత్యేక ప్రార్థనలు ఆయా చర్చీల పాస్టర్ల ఆధ్వర్యంలో నిర్వహించేల ఏర్పాట్లు పూర్తి చేయగా ప్రత్యేక ప్రార్థనల కోసం చర్చీలను ముందస్తుగానే సిద్ధం చేసి ఉంచారు. క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనల నిమిత్తం ఉదయం 10 గంటలవరకు ఆయా గ్రామాల చర్చీలకు చేరుకునే విదంగా ఏర్పాట్లు చేశారు. చర్చీలవద్ద భక్తు సౌకర్యార్థం తగిన వసతులు కల్పించారు.

నవీపేట: మండలంలోని నాడాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులతో క్రిస్మస్ కేక్‌ను కట్ చేయించి వారికి చాక్లెట్లను అందజేశారు. అనంతరం క్రిస్మస్ వేడుకల ప్రాముఖ్యత గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు ప్రసన్న, సుష్మ, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మమత తదితరులు పాల్గొన్నారు.

జాగిర్యాల్‌లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన

బీమ్‌గల్‌రూరల్,డిసెంబరు24(ఆంధ్రజ్యోతి):మండలంలోని జాగిర్యాల్ గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ళ సర్వేను మంగళారం ఎంపీడీవో సంతోష్‌కుమార్ పరిశీలించారు. ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే సర్వే చేసి లబ్ధిదారులను గుర్తించాలని తప్పులు లేకుండా సర్వేను పకడ్బందీగా చేయాలని, వివరాలు వెంటనే వెబ్‌సైట్‌లో నమోదు చేసి కుటుంబ యాజమాని ఫోటో అప్‌లోడ్ చేయాలని, గ్రామ పంచాయతీ కార్యదర్శికి సూచించారు. గ్రామంలోని పారిశుధ్య పనులను పరిశీలించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.

కమ్మర్‌పల్లి: రాష్ట్ర ప్రభుత్వ అదేశాలమేరకు తప్పు లు లేకుండా ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఈ నెల 28 లోగా పూర్తి చేయాలని కమ్మర్‌పల్లి ఎంపీడీవో రాజా శ్రీనివాస్ అన్నారు. మంగళవార కమ్మర్‌పల్లి మండలంలోని చౌట్‌పల్లి గ్రామంలో కొనసాగుతగుతున్న ఇందిరమ్మ ఇళ్ళ సర్వేను ఆయన సందర్శించి సర్వే ప్రక్రీయను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలనిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఇడ్ల నిమిత్తం దరఖాస్తు చేసుకున్న వారిని సర్వే చేసి అర్హులైన లబిద్దదారులుగా గుర్తించాలని, వారి కుటుంబ వివరాలు, అద్దెఇల్లు, సొంత పాట్లు తదితర అంశాలను వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని కుటుంబ యాజమాని ఫోటోనుఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని,గ్రామపంచాయ తీ కార్యదర్శి శాంతికుమార్‌కు సూచించారు. సర్వేయర్‌లు ఆర్‌ఐశరత్ ఫీల్డ్ అసిస్టెంట్ సాదుల్లా, వివోలు భాగ్యశ్రీ, వనిత, సుంకెట జ్యోతి ఉన్నారు.



జాగిర్యాల్‌లో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో

మామిడిపల్లిలో గోడప్రతుల ఆవిష్కరణ

ఆర్మూర్‌రూరల్, డిసెంబరు24(ఆంధ్రజ్యోతి): ఈనెల 29న జిల్లా కేంద్రంలోని న్యూఅంబేద్కర్ భవన్‌లో నిర్వహించనున్న కృతజ్ఞత సభకు తరలిరావాలని బాష ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి.జమీల్ కోరారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కృతజ్ఞత సభ గోడప్రతులను ఆయన ఆవిష్కరించారు. గత 24ఏళ్లుగా తెలుగు, హిందీ, ఉర్దూ బాష పండితుల పదోన్నతుల కల నెరవేర్చినందుకు నిర్వహిస్తున్న కృతజ్ఞత సభను బాష పండితులు అధికసంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.

విజయ్ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్

మాక్లూర్, డిసెంబరు24(ఆంధ్రజ్యోతి):మండలంలోని దాస్‌నగర్ గ్రామ శివారులో గల విజయ్ కాలేజీ ఆఫ్ ఫార్మసిలో ఎటెరో డ్రాగ్స్ ఫార్మసి వారు మంగళవారం క్యాంపస్‌డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఫార్మసి రంగంలో కేరీర్‌ను ప్రారంభించాలనుకునే ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఫార్మసీలో విద్యార్థుల కేరీర్ పురోగతికి సహయపడే వాతా వరణం కల్పించడంతో అంకిత భావాన్ని ఉంచుందాన్ని, ఎటెరో ఫార్మసీ అందించిన అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, కేరీర్‌లో మెరుగైన పురోగతి సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సి పాల్ సురేష్,ఎటెరోడ్రాగ్స్ ప్రతినిధులు ప్రకాష్,కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

'నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది'

బోధన్‌రూరల్,డిసెంబరు24(ఆంధ్రజ్యోతి): నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ అన్నారు. మంగళవారం హున్స, మందర్నా, ఖాజాపూర్ గ్రామాల రైతులతో సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని రైతులు చెరకు పంట సాగుకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈ నెల 28వ తేదిన ఎడపల్లి మండలం సరయు ఫంక్షన్ హాల్‌లో నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ పునః ప్రారంభ సన్నాహక సమావేశం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో రైతుసోదరులు అధిక సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలను తెలపాలన్నారు. సమావేశానికి హున్స, మందర్నా, ఖాజాపూర్ తదితర గ్రామాల నుండి రైతులు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, మండలాల అధ్యక్షులు నాగేశ్వర్ రావు, మందర్నా రవి, ఎడపల్లి మండల అధ్యక్షులు పులి శ్రీనివాస్, ఏఎంసీ వైస్ చైర్మన్ చీల శంకర్, సాలూర సోసైటీ చైర్మన్ అల్లె జనార్ధన్, అల్లె రమేష్, ఖాజాపూర్ అశోక్, శంకర్, చిద్రపు రాములు, రైతులు పాల్గొన్నారు.

సుపరిపాలన అందించడంలో విఫలం

భీమ్‌గల్, డిసెంబరు24(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో సుపరిపాలన అందించడంలో విఫలమైందని ప్రతిపక్ష పార్టీలపై లేనిపోని ఆరోపణలు చేస్తూ ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తుందని బీజేపీ భీమ్‌గల్ మున్సిపల్ ఇన్‌చార్జి ఆరే రవీందర్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో రవీంధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు గుప్పెడు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్కటి నెరవర్చడం లేదని, దీనిని గమనిస్తున్న ప్రజలకు ప్రతిపక్ష పార్టీలపై లేనిపోని ఆరోపణలు చేసి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ నాయకుడు మానాల మోహన్‌రెడ్డి సినీ ఇండస్ట్రీ ఘటనపై బీజేపీ నాయకులపై చేసిన ఆరోపణలు ఖండిస్తున్నామన్నారు.ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు యోగేశ్వర నర్సయ్య, సీనియర్ నాయకులు సంధ్యరాజు, బూత్ అధ్యక్షుడు గోపు అంజి, ఉప్పల నవీన్, బండారు నరేందర్, తోపారం నరేంధర్‌తో పాటు సురేంధర్, సెల్వ గంగాధర్, సెల్వ లింబాద్రి పాల్గొన్నారు.

భిక్కనూరు మండల సమాఖ్య సమావేశం

భిక్కనూరు, డిసెంబరు 24: భిక్కనూరు మండలకేంద్రంలోని సమాఖ్య కార్యాలయంలో మండల సమాఖ్య సమావేశాన్ని అధ్యక్షురాలు రాజమణి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైనా డీపీఎం సుధాకర్ మాట్లాడుతూ మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ప్రతిమహిళ ఎస్‌హెచ్‌జీలో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని, కుటుంబ అభివృద్ధికి లోన్లు తీసుకుని క్రమం తప్పకుండా ఈఎంఐలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్, సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా సిబ్బంది సమ్మెతో నిలిచిన కార్యకలాపాలు

మద్నూర్,డిసెంబరు 24(ఆంధ్రజ్యోతి):విద్యాశాఖ అనుబంధంగాపనిచేస్తున్న సమగ్ర శిక్ష సిబ్బంది సమ్మె బాట పట్టడంతో మండల విద్యాధి కార్యాలయంతో పాటు కేజీబీవీలలో ఉపాధ్యాయులు సమ్మెలో పాల్గొనడంతో విద్యా వ్యవస్థ పై ప్రభావం పడుతుంది. వారు చేపడుతున్న సమ్మె మంగళవారం నాటికి 18వరోజుకు చేరుకుంది. ఉద్యోగులందరికీ క్రమబద్ధీకరించాలని, ఇప్పటి వరకు పేస్కేల్ కల్పించాలని, రూ.10లక్షల ఆరోగ్య బీమాతో పాటు పదవీ విరమణ ప్రయోజనాల కింద రూ.25లక్షలు చెల్లించాలని తదితర డిమాం డ్లతో సమగ్ర శిక్ష ఉద్యోగ సిబ్బంది సమ్మె చేపడుతున్న విషయం విధితమే. కామా రెడ్డి జిల్లా పరిధిలో725 మంది సర్వశిక్ష ఉద్యోగులు ఉన్నారు.వీరిసమ్మెతో కస్తూర్బాలో విద్యా బోధనకు ఆటకం ఏర్పడింది. సిబ్బంది సమ్మెలో ఉండడంతో ఎంఈవో కార్యాలయానికి తాళం వేయబడి బోసిపోయింది.విద్యాపాలన స్తంభించింది.

● నిలిచిపోయిన కార్యకలాపాలు, బోధన

మండల విద్యాధికారి కార్యాలయంలో సీఆర్పీలు, సాంకేతిక సహాయకులు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, ఐఆర్‌పిలు సమ్మె కారణంగా అందుబాటులో లేకపోవడంతో డ్రెసులు, మధ్యాహ్న భోజన బిల్లులు, వివిధ రకాల పనులు నిలిచిపోయాయి. కస్తూర్బా బాలికల విద్యాలయాల్లో పనిచేసే సిఆర్‌టిలు(టీచింగ్), నాన్ టీచింగ్ సిబ్బంది సమ్మె బాట పట్టడంతో కార్యకలాపాలు, విద్యా బోధన నిలిచిపోయింది. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారులకు బోధనతో పాటు నైపుణ్యాలను మెరుగు పరిచేందుకు శిక్షణ ఇచ్చే క్రాఫ్ట్, ఆర్ట్, డ్రాయింగ్ ప్రత్యేక ఉపాధ్యాయులు సైతం సమ్మెలో ఉండడంతో ఆ విద్య కూడా అందకుండా పోయింది.



మద్నూర్ ఎంఈవో కార్యాలయానికి తాళం

సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తాం

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె చేస్తాం. గతంలో 2023 ఆగస్టు, సెప్టెంబర్ నెలలో సుమారు 25 రోజులు సమ్మె చేయ గా అప్పుడు కాంగ్రెస్ తరపున రేవంత్ రెడ్డి ధర్నాకు మద్దతు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే సమస్యలు పరిష్కరిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలి. న్యాయమైన సమస్యలు నెరవేర్చాలి.

\- సత్యనారాయణ, జిల్లా ఎస్‌ఎస్‌ఏ అధ్యక్షుడు

మోర్తాడ్ జూనియర్ కళాశాల సందర్శన



మోర్తాడ్ జూనియర్ కళాశాలలో లెక్చరర్‌లతో మాట్లాడుతున్న డీఐఈవో

మోర్తాడ్, డిసెంబరు24(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను డీఐఈవో రవికుమార్ ఆకస్మికంగా సందర్శించారు. మంగళవారం ఆయన లెక్చర్‌లలో మాట్లాడుతూ త్వరగా సెలబస్ పూర్తి చేసుకొని విద్యార్థులకు స్టడీ అవర్స్ తీసుకోవాలని అన్నారు. అంతేగాక స్పెషల్ క్లాసులు తీసుకోవాలని, లాంగ్ ఆప్‌సెంట్ పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు చెప్పి రెగ్యులర్‌గా కళాశాలకు వచ్చే విధంగా చూడాలని సూచించారు. అనంతరం కళాశాలను పరిశీలించి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ లెక్చరర్‌లు లక్ష్మీనారాయణ, జలపతి, లెక్చరర్‌ల బృందం పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయంలో విగ్రహ పున: ప్రతిష్ఠాపన

బోధన్‌రూరల్,డిసెంబరు24(ఆంధ్రజ్యోతి): బోధన్ మండలం ఊట్‌పల్లి గ్రామంలో మంగళవారం నూతనంగా నిర్మించిన హనుమాన్ ఆలయంలో హనుమంతుడి విగ్రహ పునఃప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో హనుమాన్ విగ్రహన్ని పుర వీధుల గుండా ఊరేగించారు. ఆయా కాలనీలోని మహిళలు రథం ముందు ఆచారం ప్రకారం నీళ్లు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ ఆలయంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య విగ్రహ పునఃప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం హనుమాన్ చాలీసా, పారాయణంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



హనుమాన్ విగ్రహ ఊరేగింపు దృశ్యం

ఆర్థిక సహాయం అందజేత



ఆసుపత్రిలో తోటి మిత్రుడికి ఆర్థిక సహయం అందజేస్తున్న మిత్రులు

మెండోర, డిసెంబరు24(ఆంధ్రజ్యోతి): తోటి మిత్రుడు తనతో చదువుకునే మిత్రుడు రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న మిత్రులు ఆసుపత్రిలో చికిత్స కోసం అధిక మొత్తంలో ఖర్చు అవుతున్న విషయాన్ని తెలుసుకున్న మిత్రులు ఆసుపత్రికి వెళ్ళి ఆర్థిక సహయం చేసి వారి కుటుంబ సభ్యులకు భరోసా క్పించారు. ఈ సందర్భంగా వివరాల్లోకి వెళ్ళితే కోడిచర్ల గ్రామానికి చెందిన శ్రీకాంత్ ఇటీవల కోడిచర్ల, చాకిర్యాల్ గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలు కావడంతో నిర్మల్ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న పదో తరగత 2023- 24 పూర్వ విద్యార్థులు రూ.70వేల ఆర్థిక సహయం చేసి మా నవ ధృకృథం చేశారు.ఈకార్యక్రమంలో పూర్వవిద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఉరివేసుకొని యువకుడి ఆత్మహత్య

మాక్లూర్, డిసెంబరు24(ఆంధ్రజ్యోతి): మాక్లూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మానిక్‌బండార్ గ్రామానికి చెందిన నీలం రాజు(26) అనే యువకుడు చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్టు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. మృతుడు నీలం రాజు చెడు అలవాట్లకు బానిసై ఇంట్లో బంగారం అమ్మడానికి ప్రయత్నించడంతో భార్య నిరకరించడంతో తీవ్ర మనస్థాపం చెందిన మంగళవారం దాస్‌నగర్ శివారులో వేప చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్టు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి వెళ్ళి మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రం ఆసుపత్రికి తరలించామని ఆయన తెలిపారు. మృతుని భార్య రేఖ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

ఆంజనేయ ఆలయ ఉత్సవాలు ప్రారంభం

నవీపేట,డిసెంబరు24(ఆంధ్రజ్యోతి):మండలంలోని నాగేపూర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ సహిత ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన ఉత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలలో భాగంగా మొదటి రోజైన మంగళవారం ధ్వజారోహణం, గణపతి పూజ, పుణ్యావాచనం, గోపూజ, అఖండ దీపారాధన, యాగశాల ప్రవేశం, అగ్నిప్రతిష్ఠ, జలాధివాసము, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా చివరి రోజైన గురువారం విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహించనున్నారు.

వేల్పూర్ ఎస్సైగా సంజీవ్

వేల్పూర్, డిసెంబరు24(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మం డల నూతన ఎస్సైగా బి.సంజీవ్ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి ఇక్కడ ఎస్సైగా చేసిన నాగనాథ్ ఆదిలాబాద్ జిల్లా బదిలీ పై వెళ్లారు దీంతో నిజామాబాద్ ట్రాఫిక్ ఎస్సైగా ఉన్న సంజీవ్‌ను వేల్పూర్ ఎస్సైగా సీపీ సింధూశర్మ నియ మిం చారు.

బీడీకార్మికులకు జీవనభృతి ఇవ్వాలని వినతి

ముప్కాల్, డిసెంబరు24(ఆంధ్రజ్యోతి): బాల్కొండ మండల కేంద్రంలో తెలంగాణ ప్రగతిశీల బీడీవర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ పాఠశాల నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు బీడీకార్మికులు ర్యాలీగా వెళ్లి ఎంపీడీవో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెళ్ళి బీడీ పరిశ్రమలో పని చేస్తున్న కార్మికులకు రూ.4016 జీవన భృతి ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్రంలో ఏడు లక్షల మంది బీడీకార్మికులకు పరిశ్రమలపై జీవనం కొనసాగిస్తున్నారని, గత కొన్ని రోజులుగా పరిశ్రమను దెబ్బతీసే విధంగా నాలు గు లెబర్‌కోడ్‌లను తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముత్తెన్న, ఎండి.నజీర్, తుర్పాటి శ్రీనివాస్, నిఖిల్, రిషిత, అనుష, బీడీకార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

రామస్వామినాయక్ వర్ధంతి వేడుకలు

వేల్పూర్, డిసెంబరు24(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం రామన్నపేట్ గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పెరియార్ రామస్వామి నాయక్ 51వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ప్రధానకార్యర్శి బాబురావు, సలహాదారులు బండి విజయ్, గంగారాం, దార్ల వినోద్, కవిత, మణిక్‌రావు, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

పచ్చలనడ్కుడలో భక్తిశ్రద్ధలతో బోనాలు

వేల్పూర్, డిసెంబరు24(ఆంధ్రజ్యోతి):మండలం పచ్చలనడ్కుడ గ్రా మంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పెద్దమ్మతల్లి ద్వితీయ వార్షికోత్సవంలో భాగంగా భక్తిశ్రద్దలతో పెద్దమ్మతల్లి బోనాలు ఎదుర్కొలుగా తీసు కువచ్చి సమర్పించారు. ముదిరాజ్‌లు ఇంటికో బోనం చొప్పున మహిళలు ఎత్తు కొని మంగళహారతులు, డప్పువాయిద్యాలతో ఆలయం వరకు ఎదుర్కొ న్నారు. అంతకు ముందు పెద్దమ్మతల్లి ఆలయం వద్ద మహిళలు కుంకుమార్చన నిర్వహించారు.



పచ్చలనడ్కుడలో పెద్దమ్మతల్లికి బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు


నగరంలో విద్యుత్‌కాంతులతో వెలుగుతున్న సీఎస్ఐ చర్చీ



విద్యుత్ దీపాలతో
వెలిగిపోతున్న చర్చీలు

● సర్వాంగసుందరంగా చర్చీలు ● అర్ధరాత్రి నుంచే క్రిస్మస్ వేడుకలు ● మార్కెట్‌లో క్రిస్మస్ సందడి

నిజామాబాద్ కల్చరల్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): క్రిస్టియన్లు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే క్రిస్మస్ వేడుకలను చర్చీలు సర్వాంగసుందరంగా మారాయి. జిల్లావ్యాప్తంగా ప్రధానచర్చీలతోపాటు గ్రామాల్లోని చర్చీలు క్రిస్మస్ వేడుకలకు సిద్ధమయ్యాయి. క్రిస్మస్ పర్వాదినాన్ని పురస్కరించుకుని క్రిస్టియన్లు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకున్నారు. చర్చిల్లో అర్ధరాత్రి నుంచే వేడుకలు ప్రారంభం కానున్నడంతో చర్చీలు అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. చర్చీ ప్రారంగణంలో ఏసు జననానికి సంబంధించిన పశువుల పాకను ఏర్పాటుచేశారు. ఏసు అర్ధరాత్రి తర్వాత జన్మించాడని ఆధారాలు ఉండడంతో జన్మదిన వేడుకలతోపాటు ప్రత్యేక ప్రార్థణలు నిర్వహించనున్నారు.

● ప్రత్యేక పాక ఏర్పాటు

ఏసు జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించే వేడుకలకు చర్చీ ఆవరణల్లో ప్రత్యేక పశువులపాకను ఏర్పాటు చేశారు. ఏసుప్రభు జన్మించే సమయంలో ఎలాంటి సదుపాయాలు లేకపోవడంతో దైవదూతగా జన్మించిన ఏసు నాటి పశువుల కాపరులు బాలుడ్ని పశువులపాకలో ఉంచి ఆలానపాలన చేసినట్లు చరిత్ర చెబుతోంది. దీంతో ఏసుప్రభు జన్మస్థలంగా భావించే పశువులపాకలో బాల ఏసును ఉంచి జన్మదిన వేడుకలు నిర్వహిస్తారు. ఏసు ప్రభు జన్మించిన రోజును ఎంతో సంబురంగా క్రిస్టియన్లు భావించి దైవదూతకు ప్రత్యేక ప్రార్థణలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

మార్కెట్ సందడి

క్రిస్మస్ పండుగతో మార్కెట్ సందడి వాతవరణం నెలకొంది. క్రిస్మస్ పండుగకు కావలసిన వస్తువుల కొనుగోళ్లతో ప్రధాన మార్కెట్‌లు రద్దీగా మారాయి.

ముస్తాబైన ధర్మారం(బీ) క్యాథలిక్ చర్చీ

డిచ్‌పల్లి: జిల్లాలోని అతిపెద్ద క్యాథలిక్ చర్చీ డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం(బీ) గ్రామంలో చర్చీ నిర్వాహకులు రంగురంగుల విద్యుత్‌దీపాలతో నేడు (బుధవారం) జరిగే క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ముస్తాబు చేశారు.

నిర్మల హృదయ పాఠశాలలో ఏసు పుట్టుకను తెలియజేసే బొమ్మల ప్రదర్శన





పండుగ సంబురం



చర్చీలోపల వెలుపల ఏసు జన్మించిన పశువుల కొట్టాలను తీర్చిదిద్ది అందులో విగ్రహాలు ఏర్పాటు చేయించారు. చర్చీకి నలువైపుల స్టార్ చుక్కలను విద్యుత్ దీపాలతో అలంకరింప జేశారు. డిచ్‌పల్లి క్రిస్టియన్ మెడికల్ కళాశాలలో ఉన్న చర్చీతోపాటు ధర్మారం, బర్ధిపూర్, నడిపల్లి, ఏడో పోలీస్ పటాలము, రాంపూర్, మిట్టపల్లి, దూస్‌గాం, కమలాపూర్, ముల్లంగిలలో చర్చీలను విద్యుత్ దీపాలతో సుందరంగా ముస్తాబు చేస్తున్నారు.


సీఎస్ఐ చర్చీలో వేడుకల కోసం ఏర్పాటు చేసిన హాల్


సీఎస్ఐ చర్చిలో ప్రార్థన కోసం..


ఏర్పాటుచేసిన క్రిస్మస్ ట్రీ


కానుకలను గుర్రంపై తెస్తున్నట్లు సంతాక్లాజ్ బొమ్మ


ఏర్గట్లలో నిరుపయోగంగా ఉన్న బస్టాండ్

మరమ్మతులకు నోచుకోని ఏర్గట్ల బస్టాండ్

● బస్టాండ్ ఉన్నా.. ప్రయోజనం సున్నా!
● ఏళ్లుగా నిరుపయోగం ● దెబ్బతిన్న మరుగుదొడ్లు

ఏర్గట్ల, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రయాణీకుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్టాండ్ మరమ్మతులకు నోచుకోక నిరుపయోగంగా మారింది. ఏర్గట్ల మండల కేంద్రంగా ఏర్పడక ముందు నుంచే ఉన్న బస్టాండ్ నేడు మండలంగా ఏర్పాటైనా కూడా మరమ్మతులకు నోటుకోవడం లేదు. అప్పట్లో జీపీ నిధులతో నిర్మించిన బస్టాండ్ కావడంతో దాని పర్యవేక్షణ జీపి నిర్వహిచాల్సి ఉన్నా ప్రయాణికులు మాత్రం బస్టాండ్‌ను ఉపయోగించే పరిస్థితులు లేకపోలేదు. మండలంలోని ఏడు గ్రామాలకు మధ్యలో ఉన్న ఏర్గట్లలో నిత్యం ప్రయాణీకులు ఆర్మూర్‌తోపాటు జగిత్యాల జిల్లా మెట్‌పల్లికి రాకపోకలు చేస్తుంటారు. ప్రతీ మంగళవారం నిర్వహించే అంగడికి, అలాగే ప్రతీరోజు ప్రభుత్వ కార్యాలయాలకు మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు వస్తూ పోతూ ఉంటారు. అయితే బస్టాండ్ నిరూపయోగకరంగా ఉండటం మరుగు దొడ్డు, మూత్రశాలలు పూర్తిగా ధ్వంసం కావడంతో బస్టాండ్ వైపు వెళ్లడం లేదు. 2014లో అప్పటి ప్రజా ప్రతినిధులు 13వ ఫైనాన్స్ జీపీ నిధులతో రూ.2.80 లక్షలతో మూత్రశాలలు, మరుగుదొడ్ల మరమతులు చేసి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ మరమ్మతులు చేసి పదేళ్ళు గడుస్తోంది. అప్పటి నుంచి మళ్లీ బస్టాండ్ నిరుపయోగంగా మారి బస్టాండ్‌ను వాడుకోవడంలేదు. ఇప్పటికైనా బస్టాండ్‌లో మరమ్మతులుచేసి బస్టాండ్‌ను ఉపయోగంలోకి తీసుకురావాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

బస్టాండ్‌లో మరమ్మతులు చేపట్టాలి



● అట్ల పోశయ్య, గ్రామస్థుడు

మండల కేంద్రంలోని బస్టాండ్‌లో మర్మమతులు చేపట్టి ఉపయోగంలోకి తీసుకురావాలి. బస్టాండ్ నిరుపయోగంగా ఉండటంతో మండలానికి వచ్చే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేయాలి.


వేదికపై అవార్డు అందుకుంటున్న భవిష్య

నాట్యంలో భవిష్యకు బాలపురస్కారం

● తిరుపతిలో అమృతపూర్ విద్యార్థిని నాట్య ప్రదర్శన
● అభినందించిన గ్రామస్థులు

డిచ్‌పల్లి, డిసెంబరు24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అమృతపూర్‌కి చెందిన కొట్టల భవిష్యకు శ్రీకృష్ణ నాట్యమని బాలపురస్కారం లభించింది. మంగళవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో శ్రీకృష్ణ నటరాజాలయం కల్చరల్ డెలప్‌మెంట్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారత్ కల్చరల్ డ్యాన్స్ ఫెస్టివల్‌లో ప్రతిభ చూపి అందరి మందనలు పొందింది. తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో నిర్వహించిన డ్యాన్స్ పోటీల్లో భవ్య పాల్గొనుంది. చదువుతోపాటు నాట్యంలో రాణిస్తున్న ఈ చిన్నారిని గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులు అభినందించారు.

అద్దె భవనంలో తపాలా శాఖలు

● వేధిస్తున్న సిబ్బంది కొరత ● ఇబ్బందుల్లో ఇందల్వాయి మండల ప్రజలు

ఇందల్వాయి, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామీణ తపాలశాఖలో సిబ్బంది కొరత వేధిస్తుంది. అన్నితపాల శాఖలు ప్రస్తుతం అద్దెభవనంలోనే కొనసాగుతున్నాయి. ఇందల్వాయి మండలంలో మొత్తం 23 గ్రామపంచాయతీలు ఉండగా దీంతోపాటు డిచ్‌పల్లి మండలానికి చెందిన రాంపూర్, రామడుగు, సుద్దులం గ్రామాలు ఇందల్వాయి తపాల శాఖ పరిధిలోకి వస్తాయి. మొత్తం మండలంలో 13 తపాల శాఖలు ఉన్నాయి. ఈ 13 గ్రామాల్లో బ్రాంచ్ మేనేజర్‌లు పనిచేస్తున్నారు. మేజర్ గ్రామపంచాయతీల్లో అసిస్టెంట్ బిపిఎంలు లేకపోవడంతో పలు జాప్యం జరుగుతోంది. పెన్షన్‌దారులు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ఉత్తరాలు, ఇతర ధృవపత్రాలు ప్రజలకు సరైన సమయంలో అందక ఇబ్బందులు పడుతున్నారు.

● వేధిస్తున్న సిబ్బంది కొరత

మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీలు ఇందల్వాయి, గన్నారం, నల్లవెల్లి, రాంపూర్, తదితర గ్రామాల్లో తపాల శాఖ కింద నాలుగు నుంచి ఐదు గ్రామాలు ఉన్నాయి. దీంతో మేజర్ గ్రామ పంచాయతీ తపాల శాఖలో ఏబీపీఎంలు లేకపోవడంతో బీపీఎం ఒక్కరే విధుల్లో ఉండటంతో పలు సమస్యలు తలెత్తుతున్నాయి. పోస్టాఫీసు ద్వారా ఉపాధి కూలీల డబ్బులు, వృద్ధుల పెన్షన్, పోస్టుపేమెంట్ బ్యాంక్ అకౌంట్లు, ఇన్సూరెన్స్‌లు, తదితర పనులు చేయాల్సి ఉంటుంది. ఈ పనులన్నింటిని సకాలంలో చేయాలంటే మేజర్ గ్రామపంచాయతీల్లో బీపీఎంతోపాటు బీపీఎంలను నియమించాలి. కానీ అసిస్టెంట్ బిపిఎంలు లేకపోవడంతో పనిభారం పెరిగి బీపీఎంలు ఏం చేయాలో తెలియక ఏ గ్రామానికి వెళ్లాలో తెలియక ఉద్యోగులు సతమతమవుతున్నారు. సిబ్బంది కొరత ద్వారా ప్రభుత్వం అందించే పథకాలు సరైన సమయంలో ప్రజలకు అందడం లేదు.

● అన్ని కార్యాలయాలు అద్దె భవనంలో..

మండలంలో ఉన్న 13 పోస్టాఫీసులు ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగుతున్నాయి. తిర్మన్‌పల్లికి గతంలో నిధులు మంజూరైనా నేటి వరకు పనులు జరగడం లేదు. పోస్టాఫీసుకు వచ్చే ప్రజలు, వృద్ధులు గంటల తరబడి నిలబడి తమ పనులు చేసుకుంటున్నారు. మహిళలకు మూత్రశాలలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.



జర దేఖో!!

కనీస వసతులు కల్పించాలి



● దామ సుమన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు

పోస్టాఫీసుల్లో సిబ్బందిని నియమించాలి. కనీస సౌకర్యాలు లేక వృద్ధులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. సొంతభవనాల నిర్మాణం, మేజర్‌జీ పీల్లో అసిస్టెంట్ బీపీఎం లను నియమిస్తే సమస్యలు తీరే అవకాశం ఉంది.

ఎండలో నిలబడుతున్నాం..

● ఒడ్డె పోశవ్వ



ప్రతీనెల పించన్ కోసం గంటల తరబడి ఎండలో నిలబడి పించన్ తీసుకుంటున్నా. వృద్ధులకు చాలా ఇబ్బంది ఉంది. మూత్రశాలలు లేవు. ప్రభుత్వం స్పందించాలి.

ప్రభుత్వానికి నివేదిక పంపించాం: సృజన్, మేనేజర్, ఇందల్వాయి

కొన్ని గ్రామాల్లో పోస్టాఫీసులు అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. మరికొన్ని గ్రా మాల్లో గ్రామ పంచాయతీ భవనాల్లో నడుస్తున్నాయి. మేజర్ గ్రామ పంచా యతీల్లో పని ఒత్తిడిని బట్టి అసిస్టెంట్ బిపిఎంలు కావాలని ప్రభుత్వానికి నివేదిక పంపించాం. పోస్టులు మంజూరైన నియామకాలు చేపడుతాం.

మనఊరు-మనబడి పనులకు గ్రహణం!

● బిల్లులు రాక పాఠశాలల నిర్మాణాలకు బ్రేక్ ● అసంపూర్తిగా పాఠశాలల నిర్మాణాలు ● చేసిన పనులకు బిల్లులు మంజూరు అయ్యేదెప్పుడో? ● ఆర్థిక ఇబ్బందుల్లో పడుతున్న కాంట్రాక్టర్లు


నిలిచిన గోపాల్‌పేట్ పాఠశాల భవన నిర్మాణ పనులు

ఆంధ్రజ్యోతి పరిశీలన


● మధ్యలో నిలిచిన తాండూర్ పాఠశాల భవన నిర్మాణం పనులు

నాగిరెడ్డిపేట, డిసెంబరు24 (ఆంధ్రజ్యోతి): నాగిరెడ్డిపేట మండలంలోని వివిధ గ్రామాలలోని పాఠశాలలకు మన ఊరు - మన బడి పథకం ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన అదనపు గదుల భవన నిర్మాణం పనులు, పాఠశాలల మరమ్మతు పనులు పూర్తికాక గ్రహణం పట్టింది. బిల్లులు రాక మధ్యలోనే పనులకు బ్రేక్ పడింది. దీంతో ఈ పాఠశాలల భవన నిర్మాణం పనులు ఎప్పటికీ పూర్తవుతాయోనని విద్యార్థులు, స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మనఊరు - మనబడి పథకం ద్వారా మంజూరైన అదనపు గదుల నిర్మాణం, వివిధ మరమ్మతు పనులు చేసిన వాటికి బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్లు పనులను అర్థాంతరంగా మధ్యలోనే నిలిపేశారు. చేసిన పనులకు ప్రభుత్వం బిల్లులు మంజూరు చేస్తే మిగతా పనులు ఎప్పుడో పూర్తయ్యేవి. ప్రభుత్వం బిల్లులు ఇవ్వక పోవడంతో ఆయా పాఠశాలల అదనపు గదుల నిర్మాణాలు ఎక్కడికక్కడే ఏడాది కాలంగా అర్థాంతరంగా నిలిచిపోయాయి. చేసిన పనులకు ఏడాది గడిచినా బిల్లులు రాకపోవడంతో సంబంధిత కాంట్రాక్టర్‌లు లబోదిబో మంటున్నారు. మండల కేంద్రంలోని గోపాల్‌పేట్ హైస్కూల్‌కు 2022-23 సంవత్సరంలో ఒక కోటి ఆరు లక్షల రూపాయల వ్యయంతో 6 అదనపు గదులతో పాటు డైనింగ్ హాల్‌తో భవన నిర్మాణం కోసం, పాఠశాల మేజర్, మైనర్ మరమ్మతు పనులు మంజూరైయ్యాయి. ఈ పనులను చేపట్టిన కాంట్రాక్టర్ అదనపు గదుల భవన నిర్మాణం పనులు స్లాబ్ వరకు పూర్తి చేశాడు. పాఠశాల భవన నిర్మాణం పనులు సగం వరకు పూర్తి కాగా, జరిగిన పనులకు సుమారు 50 లక్షల రూపాయలు రావల్సి ఉండగా, ఒక్క రూపాయి బిల్లు రాకపోవడంతో కాంట్రాక్టర్ పనులను మధ్యలోనే నిలిపేశాడు. తాండూర్ హైస్కూల్‌కు 8 అదనపు గదులు, ఒక డైనింగ్ హాల్‌తో భవన నిర్మాణం, పాఠశాల మరమ్మత్తుల కోసం 2022-23లో ఒక కోటి నాలుగు లక్షల రూపాయల వ్యయంతో మంజూరైయ్యాయి. పాఠశాల అదనపు గదుల నిర్మాణం పనులను స్లాబ్ లెవల్ వరకు పూర్తి చేశాడు. జరిగిన పనులకు సుమారు 46 లక్షల రూపాయలు బిల్లులు రావాల్సి ఉందని, బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్ మధ్యలోనే పనులను అర్థాంతరంగా ఆపేశాడు. అలాగే బొల్లారం హై స్కూల్‌కు 30 లక్షల రూపాయలతో రెండు అదనపు గదుల నిర్మాణాలు, పాఠశాలకు మరమ్మత్తులు పనులు మంజూరి కాగా, గదుల నిర్మాణం జరుగగా, 11లక్షల రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉండగా మిగతా పనులు నిలిచిపోయాయి. జప్తి జానకం పల్లి యూపీఎస్ పాఠశాలకు 30 లక్షల రూపాయల వ్యయంతో రెండు అదనపు గదుల నిర్మాణం, పాఠశాల మరమ్మతు పనులు మంజూరైయ్యాయి. గదుల నిర్మాణం పనులు జరగ్గా, మిగతా పనులు జరగాల్సి ఉంది. 11 లక్షల రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. గోలి లింగాల్ యూపీఎస్ పాఠశాలకు 13 లక్షల రూపాయల వ్యయంతో పాఠశాల మరమ్మతు పనులు మంజూరైయ్యాయి. మరమ్మత్తు పనులు కొంత చేపట్టగా 6 లక్షల రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. మండలంలోని వివిధ గ్రామాల పాఠశాలలకు మన ఊరూ - మనబడి నిధుల ద్వారా చేసిన పనులు ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయకపోవడంతో పనులు ఆయా గ్రామాల్లో అర్థాంతరంగా నిలిచిపోయి దర్శనమిస్తున్నాయి. పాఠశాలలకు అదనపు గదులు మంజూరైనా, ఈ అదనపు గదుల నిర్మాణాలు పూర్తి కాకపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం వెంటనే బిల్లులు చెల్లించి పనులు పూర్తయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని ఆయా పాఠశాలల విద్యార్థులు, ప్రజలు కోరుతున్నారు.


గోపాల్‌పేట్ హైస్కూల్ భవన నిర్మాణం పనులకు మాజీ ఎమ్మెల్యే సురేందర్ శంకుస్థాపన చేసిన శిలాఫలకం

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన పథకం

2022-23లో గత బీఆర్ ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మన ఊరు - మన బడి పథకాన్ని ప్రవేశపెట్టింది. సర్కారు బడుల రూపురేఖలను సమగ్రంగా మార్చేందుకు ఉద్దేశించి మన ఊరు - మనబడి కార్యక్రమాన్ని అప్పటి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ పథకానికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ స్కూళ్లను అభివృది చేయాలన్న లక్ష్యంతో అప్పటి ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు గదుల నిర్మాణం, డైనింగ్ హాళ్ల నిర్మాణం, ప్రహరి గోడలు, మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీటి వసతి కల్పన, విద్యుత్ సౌకర్యం, ఫర్నీచర్ ఏర్పాటు, తదితర పనులను ఈ పథకం ద్వారా చేపట్టారు. 2023 అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు చాలా వరకు ఈ పథకం ద్వారా పనులను చేపట్టారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి పాలై అధికారాన్ని కోల్పోయింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మన ఊరు - మన బడి పథకం ద్వారా మంజూరైన వివిధ అభివృద్ధి పనులు నిర్వహించిన కాంట్రాక్టర్లకు బిల్లుల మంజూరిలో తీవ్ర జాప్యం జరుగుతోందని కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు.

చేసిన పనులకు బిల్లులు రాలేవు

● మురళి, కాంట్రాక్టర్, నాగిరెడ్డి పేట



మన ఊరు - మన బడి పథకం ద్వారా మండలంలో మంజూరైన వివిధ పాఠశాలల్లో అదనపు గదుల నిర్మాణం, మరమ్మత్తు పనులు చేశాను. మండలంలో సుమారు కోటి రూపాయలకు పైగా పనులు చేశాం. వీటి బిల్లులు రావల్సి ఉంది. పనులకు చేసి ఏడాది గడిచినా ఇంతవరకు బిల్లులు రాలేవు. బిల్లులు రాక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. చేసిన పనులకు ప్రభుత్వం వెంటనే బిల్లులు మంజూరు చేసి ఆదుకోవాలి.



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు డీసీపీ బస్వారెడ్డి

పెరుగుతున్న సైబర్ నేరాలు

ఖిల్లా, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): సాంకేతిక వినియోగం ఎక్కువ కావడం వల్ల సైబర్ నేరాల సంఖ్య అదే స్థాయిలో పెరుగుతుందని, సైబర్ నేరాలకు చెక్ పెట్టాలా సిబ్బంది సమర్థవంతంగా సేవలందించాలని అదనపు డీసీపీ (అడ్మిన్)జి. బస్వారెడ్డి, సైబర్ క్రైమ్ ఏసీపీ వై.వెంకటేశ్వర్‌రావ్‌లు సూచించారు. ఇన్‌చార్జి సీపీ సింధూశర్మ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో 2024 సంవత్సరానికి గాను క్రైంల వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేస్తూ సాంకేతికతో పాటు సైబర్ నేరాలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయని వాటి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ఈ మధ్య కాలంలో డిజిటల్ అరెస్ట్ అని చాల ఫోన్లు వస్తున్నందున అసలు డిజిటల్ అనేది ఎక్కడా లేద అన్నారు. సైబర్ నేరాలపై 1930 నంబర్ ద్వారా కూడా రిపోర్ట్ చేయవచ్చని, బాధితులు డబ్బులు పోయిన వెంటనే ఫిర్యాదు చేయడానికి ముందుకు రావాలన్నారు. మోసపూరిత లావాదేవీలు జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే వాటిని తక్షణమే నిలిపివేసి సంబంధిత వారి ఖాతాను ఫ్రీజ్ చేసే విధంగా చూడాలన్నారు. సైబర్ నేరాల కేసులో పూర్తి స్థాయి ఆధారాలను సేకరించి నిందితులను గుర్తించాలని తెలిపారు. ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పోలీసులు సైబర్‌క్రైం పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలియజేయడం వల్ల వారిలో నేరాలు పాల్పడే విషయాలు తెలుస్తాయని అన్నారు. కార్యక్రమంలో నిజామాబాద్ ఏసీపీ ఎల్.రాజావెంకటరెడ్డి, టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రాజ్, డిచ్‌పల్లి సీఐ మల్లేష్, సైబర్ పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ముఖీద్‌పాషా, సీసీఆర్‌బీ సిబ్బంది, సిబ్బంది పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి మనస్సు మారాలి

● అమ్మవారికి బోనాలు సమర్పించిన సమగ్ర శిక్షా ఉద్యోగులు



నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మన స్సు మారాలని కోరుతూ సమగ్ర శిక్షా ఉద్యోగులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. సమస్యల ను పరిష్కరించాలని 18 రోజులుగా జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ వద్ద సమ్మె చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు మంగళవారం వినూత్న నిరసన తెలిపారు. మహిళా ఉద్యోగులంతా కొత్త కుండలో సంప్రదాయ పద్ధతిలో బోనం ఎత్తుకొని ర్యాలీగా వెళ్లగా.. పురుష ఉద్యోగులు డప్పులు కొడుతూ.. నృత్యాలు చేస్తూ తమ డిమాండ్ల సాధన కోసం పోచమ్మగల్లిలోని ఆలయం వరకు ర్యాలీగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం, చీర, పువ్వు లు సమర్పించారు. సీఎం రేవంత్‌రెడ్డి మనస్సు కరిగి తమ సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజు, భూపేందర్, విజయ్, ప్రసాద్, గంగామణి పాల్గొన్నారు. కాగా, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వీరబెల్లి రఘునాథరావు సమ్మెకు సంఘీభావం తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి..

సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెనిగళ్ల సురేష్ ఆధ్వర్యంలో ఉద్యోగులు అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. గతంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అర్వింద్, తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు

సుభాష్‌నగర్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): రాబోయే వేసవి కాలంలో డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకుంటున్నామని టీజీఎన్‌పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు. విద్యుత్ సరఫరాకు ప్రణాళిక బద్ధంగా అంచనాలు సిద్ధం చేస్తున్నామన్నారు. కొత్తగా మూడు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు 33/11 సబ్‌స్టేషన్లలోని ఒక పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా అందించడానికి 33/11 కేవీ ఇంటర్ లింకింగ్ లైన్స్ వ్యవస్థను పటిష్టపరుస్తూ ప్రతీ ఒక్క సబ్‌స్టేషన్‌కు అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ ఫీడర్ ద్వారా విద్యుత్ సరఫరా పునరుద్ధరించడానికి అవసరమైన పనులు పూర్తి చేస్తున్నామన్నారు. ఓవర్‌లోడ్ ఉన్న 33కేవీ, 11కేవీ ఫీడర్‌లను గుర్తించి అందుకు అనుగుణంగా లోడ్ రిలీజ్ చేయడానికి లోడ్ బదలాయింపు చేస్తున్నామన్నారు. అత్యవసర సర్వీసులో భాగమైన ఆసుపత్రి, మెడికల్ కాలేజీలు, పోలీస్ స్టేషన్లకు అత్యవసర పరిస్థితుల్లో విద్యుత్ సరఫరా అందించడానికి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుం టున్నామని తెలిపారు.

బెహరాన్ జైల్లో ఉన్న గంగయ్యను విడిపించాలి

» జిల్లాకు తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి

» అధికారులను కోరిన కుటుంబ సభ్యులు



కంచు గంగయ్య



అధికారులకు వినతి పత్రం అందజేస్తున్న కుటుంబ సభ్యులు

నిజామాబాద్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): బెహరాన్‌లో 16 ఏళ్లుగా పాస్‌పోర్టు, వీసా లేకుండా ఉన్న కంచు గంగయ్యను తిరిగి దేశానికి రప్పించాలని కుటుంబ సభ్యులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. పాస్‌పోర్టు, వీసా లేకుండా అక్కడ అక్రమంగా ఉండి పోలీసులకు పట్టుబడిన ఆయనను విడిపించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. సామాజిక కార్యకర్త నోముల మురళి, హైదరాబాద్‌లోని ఎమిగ్రంట్స్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షుడు భీమ్‌రెడ్డి దృష్టికి తేవడంతో వారు కుటుంబ సభ్యులకు తగిన సూచనలు ఇచ్చారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ప్రవాసి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు అధికారులు చొరవ చూపి ఆయనను జిల్లాకు తీసుకురావాలని కోరారు.

2008లో బెహరాన్‌కు వెళ్లిన గంగయ్య

జిల్లాలోని మెండోరా మండలం కొడిచర్లకు చెందిన కంచు గంగయ్య 2008లో బెహరాన్‌కు వెళ్లాడు. అక్కడి కంపెనీ యజమాని నుంచి పారిపోయి అక్రమంగా ఆ దేశంలో నివాసం ఉంటున్నాడు. అనుమతులు లేకుండా పనులను కొనసాగిస్తున్నారు. యజమాని నుంచి పారిపోవడం వల్ల ఆయనకు పాస్‌పోర్టు, వీసా లేదు. దీంతో ఆయనను ఆరు నెలల క్రితం బెహరాన్ పోలీసులు అరెస్టు చేసి జైల్లో ఉంచారు. గంగయ్య గతంలో సౌది అరేబియాలో ఆరేళ్లు, దుబాయ్‌లో మూడేళ్లు పనిచేశాడు. ఆ తర్వాత దేశానికి తిరిగి వచ్చి భార్య, ఐదేళ్ల కూతురును వదిలి మళ్లీ పనికోసం బెహరాన్‌కు వెళ్లాడు. అక్కడ వీసా, పాస్‌పోర్టు లేకపోవడం వల్ల ఇండియాకు తిరిగి రాలేదు. ఏ అనుమతులు లేకపోవడం వల్ల ఆయనకు విడుదల అవడం లేదు. గుర్తింపు పత్రాలు పంపిస్తే తప్ప.. విడుదలయ్యే అవకాశం లేక పోవడంతో కుటుంబ సభ్యులు భీమ్‌రెడ్డి, నోముల మురళి ద్వారా మంగళవారం ఫిర్యాదు చేశారు. టీపీసీసీ ఎన్‌ఆర్‌ఐసెల్ ఛైర్మన్ డాక్టర్ బి.వినోద్‌కుమార్‌కు విన్నవించారు. కంచు గంగయ్యను తిరిగి ఇండియాకు వచ్చే విధంగా చూడాలని ఆయన భార్య లక్ష్మి, కూతురు శృతి అధికారులతో పాటు వారిని కోరారు. అక్కడి ఎంబర్సి అధికారులకు ఫిర్యాదు చేస్తే తాత్కాలిక వైట్ పాస్‌పోర్టు జారీ చేస్తామని తెలిపారని వారు వివరించారు. ఇక్కడి పాస్‌పోర్టు కార్యాలయానికి సమాచారం ఇచ్చిన స్పందించలేదని తెలిపారు. బెహరాన్‌కు 16ఏళ్ల క్రితం వెళ్లిన కంచు గంగయ్యకు ఓటరు, ఆధార్, రేషన్ కార్డు లేవని భార్య, కూతురు తెలిపారు. తమ ఆధార్ కార్డులో భర్తగా అతని పేరు ఉండటం వల్ల దానిని రుజువుగా తీసుకొని పాస్‌పోర్టును జారీ చేయాలని వారు కోరారు. తనకు ఊహ తెలియనప్పుడు తండ్రి బెహరాన్ దేశానికి వెళ్లాడని ఆయనను తిరిగి తీసుకువచ్చే విధంగా చూడాలని కూతురు శృతి అధికారులను కోరారు.

మంత్రి మండలి నుంచి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

» దేశ ప్రజలకు అమిత్‌షా క్షమాపణ చెప్పాలి

» కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఇటీవల పార్లమెంట్‌లో అంబేద్కర్‌ను అవమానిస్తూ మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలకు నిరసనగా ఏఐసీసీ, పీసీసీ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌కు మెమోరాండం ఇచ్చి దానిని రాష్ట్రపతికి పంపాలని కోరారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ ఛైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్‌బిన్ హుందాన్, నుడా ఛైర్మన్ కేశవేణు తదితరులు అదనపు కలెక్టర్‌ను కలిసి మెమోరండం ఇచ్చారు. ఈ సందర్భంగా మానాల మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో పదేళ్లుగా పాలిస్తున్న బీజేపీ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆనవాళ్లను తుడిచివేయాలనే ఆలోచన చేస్తుందని దీనిని కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. పార్లమెంట్‌లో అమిత్‌షా మాట్లాడుతూ.. మాటిమాటికి అంబేద్కర్ అనడం కంటే దేవున్ని ప్రార్థిస్తే మంచిదని చెప్పడం దానిని దేశ ప్రజలంతా ఖండిస్తున్నారని దేశ స్వాతంత్ర్య పోరాటంలో క్రియాశీలకంగా ఉండి దేశ రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్‌ను అవమానించడం సరికాదని బీజేపీకి రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. ప్రధాని మోదీ ముందే హోంమంత్రి అలా మాట్లాడితే మోదీ స్పందించక పోవడం చూస్తుంటే దీని వెనక మోదీ ఉన్నారనే భావిస్తున్నామని వెంటనే అమిత్‌షాను కేంద్ర మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఛైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, రత్నాకర్, రామర్తి గోపి, విపుల్‌గౌడ్, వేణురాజ్, సంతోష్, లింగం, శ్రీనివాస్, రామకృష్ణ, సుభాష్ జాదవ్, వినయ్, నరేందర్, అపర్ణ, సాయిలు పాల్గొన్నారు.

అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడిగింపు

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువును ప్రభుత్వం పొడిగించిందని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు తెలిపారు. ఈ నెల 31తో గడువు ముగియనున్న దృశ్యా మరో మూడు నెలల పాటు 2025 మార్చి 31 వరకు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ లేఖ జారీ చేశారని అన్నారు. ఈ మేరకు అక్రిడిటేషన్ జర్నలిస్టుల బస్‌పాసుల గడువును సైతం పొడిగించాలని ఆర్టీసీ ఎండీని లేఖ ద్వారా కోరారని కలెక్టర్ తెలిపారు. నూతన మార్గదర్శకాలు విధి విధానాలు ఖరారైన అనంతరం ప్రభుత్వ ఆమోదం పొందిన మీదట కొత్త అక్రిడిటేషన్ కార్డుల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నామని కలెక్టర్ తెలిపారు. పాత అక్రిడిటేషన్ కార్డులను తీసుకొని కలెక్టరేట్‌లోని డీపీఆర్‌వో కార్యాలయంలో జనవరి 1 నుంచి గడువు పొడిగింపు స్టిక్కర్లను అతికించడం జరుగుతుందని అక్రిడిటేషన్ కార్డుదారులు గమనించాలని ఆయన కోరారు.

నూతన కమిటీ ఎన్నిక

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): బాపూజీ వచనాలయ పరిరక్షణ నూతన కమిటీని మంగళవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బాస రాజేశ్వర్, గౌరవ అధ్యక్షులుగా శివరాజులు గుప్త, కార్యనిర్వహణ అధ్యక్షులుగా ఆల్గోట్ రవీందర్, ఉపాధ్యక్షులుగా రవీంద్రనాథ్ సూరి, రవీంధర్, గుజ్జరాజేశ్వరి, గుజరాతి రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా కోయేడి నర్సింహులు, సలహాదారులుగా రఫీఖ్‌ఖాన్, కార్యదర్శులుగా ప్రకాశ్, మధుసూదనవర్మ, కోశాధికారిగా మారుతిగుప్త, ఆర్గనైజర్ కార్యదర్శిగా రాజేందర్, నవీన్‌కుమార్, సహాయ కార్యదర్శులుగా చంద్రశేఖర్‌శర్మ, గోవర్ధన్, ఈసీ మెంబర్లుగా బాపూజీ పద్మ, నాగమణి, గజానంద్, నగేష్, అలీముద్దీన్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

మార్కెట్ కమిటీ ఛైర్మన్‌కు సన్మానం

ఖిల్లా, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముప్ప గంగారెడ్డిని మాజీ కార్యదర్శి బన్సిలాల్ సన్మానించారు. మంగళవారం ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

ఔట్ సోర్సింగ్ కార్మికుల టెండర్లు రద్దు చేయాలి

సుభాష్‌నగర్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): నగర పాలక సంస్థలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికుల టెండర్‌ను రద్దు చేసి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌లకే ఇవ్వాలని బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్ చేశారు. నగర పాలక సంస్థలో పనిచేస్తున్న దాదాపు 1200మంది ఔట్‌సోర్సింగ్ కార్మికులను సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల మాదిరిగా ఇవ్వాలన్నారు. హైకోర్టు ఆర్డర్ కాపీని మున్సిపల్ కమిషనర్‌కు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులను హైదరాబాద్‌కు చెందిన కాంట్రాక్టర్లకు ఇవ్వడం వల్ల మున్సిపల్ కార్పొరేషన్‌కు సంవత్సరానికి 47లక్షల 80వేల 800 ఆర్థికంగా నష్టం వాటిల్లుతుందన్నారు. 2020లో రిజిస్ట్రేషన్ పొందిన ఐలమ్మ ఔట్‌సోర్సింగ్ లేబర్ సొసైటీ ఇందూరు సొసైటీలో సభ్యత్వం కలిగిన వంద మందికి నిజామాబాద్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న 12 సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్‌ల మాదిరిగా ఐలమ్మ ఔట్‌సోర్సింగ్ లేబర్ సొసైటీలో ఎలాంటి లాభాపేక్ష లేకుండా ఇవ్వాలని 2021లో గౌరవ హైకోర్టును ఆశ్రయించడం వల్ల 5-12-2024న ఐలమ్మ ఔట్‌సోర్సింగ్ లేబర్ సొసైటీ ఇందూరు సొసైటీకి ఇవ్వాలని ఆర్డర్ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల వల్ల 9లక్షల 16వేల 320 రూపాయల లాభం చేకూరుతుందన్నారు. కమిషనర్, జిల్లా కలెక్టర్లు హైకోర్టు ఇచ్చిన ఆర్డర్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జనవరిలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు.

శిశు గృహలో పసికందు మృతి

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): నగరంలోని సుభాష్‌నగర్ శిశు గృహలో మూడు నెలల పసికందు అనారోగ్యంతో మృతి చెందిన ఘటన వెలుగు చూసింది. సెప్టెంబర్ 15న ఓ మహిళ శిశువుకు జన్మనివ్వగా తక్కువ బరువుతో పుట్టిన పాపను ఆమె చెత్తబుట్టలో పడేయగా శిశుగృహ సిబ్బంది శిశువును చేరదీసి ఆలన పాలన చూస్తున్నారు. శరీరమంతా ఇన్ఫెక్షన్ కారణంగా మంగళవారం శిశువు మృతి చెందగా శిశుగృహ నిర్వాహకులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. కేసు నమోదు చేసి శిశువు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు.

అసెంబ్లీ సమయాన్ని వృథా చేస్తున్నారు

(ఐదో పేజీ తరువాయి)

సుభాష్‌నగర్, డిసెంబరు 24 (ఆంధ్ర జ్యోతి): అసెంబ్లీలో ప్రజాసమస్యలను పక్కనబెట్టి అనవసర విషయాలపై చర్చిం చి సమయాన్ని వృథా చేస్తున్నారని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాల యంలో మంగళవారం విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ.. మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచి ఎన్నో కలలతో అసెంబ్లీలో అడుగుపెట్టిన నేను.. నియోజక వర్గాన్ని అవినీతి రహితంగా అభివృద్ధి దిశగా నడిపించాలనే సంకల్పంతో అసెం బ్లీకి వెళ్లగా సభాసమయాన్ని వృథా చేసి అనవసర విషయాలపై చర్చ పెట్టారని అన్నారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోవడానికి అసెంబ్లీ నిర్వహిస్తున్నట్లు ఉందన్నారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ వైఖరి సభలో చూశాక ఇద్దరూ తోడు దొంగలుగా వ్యవహరించి తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ సభా సమయాన్ని వృథా చేస్తున్నారని అన్నారు. తూతూ మంత్రంగా సభ పట్టుమని పదిరోజులు నడవకుండా నియోజకవర్గ సమస్యలు వినకుండా ఎమ్మెల్యేల ఆవేదనను పట్టించుకోకుండా సభను ముగించడం యావత్ తెలంగాణ ప్రజలను ద్రోహం చేసినట్లేనని అన్నారు. తెలంగాణలో క్రైమ్ రేట్ పెరిగిపోయిందన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌ల మధ్య దోస్తీ 'నువ్వు కొట్టినట్టు చేయి.. నేను ఏడ్చినట్టు చేస్తా' అన్నట్టు ఉందన్నారు. అందులో భాగంగానే కేటీఆర్ అరెస్టు డ్రామా అని అన్నారు. ముఖ్యమంత్రి అల్లు అర్జున్‌పై అర్ధగంటపైన చర్చపెట్టి మాట్లాడే సమయం ఉంది కానీ గురుకులాల్లో విద్యార్థులు కల్తీఆహారంతో చనిపోతే నోరుమెదపరన్నారు. తెలంగాణ ప్రజలు రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి రావాల్సిన సీడీ, ఎస్‌డీపీ ఫండ్ ఇవ్వాలని ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నగరంలో అభివృద్ధి పనులు ప్రారంభం

సుభాష్‌నగర్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు డివిజన్‌లలో అభివృద్ధి కార్యక్రమాలకు అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ నగర మేయర్ దండు నీతూకిరణ్‌తో కలిసి ప్రారంభించారు. నగరంలోని 7వ డివిజన్ చంద్రానగర్, 17వ డివిజన్ గౌతంనగర్, 35వ డివిజన్ హమాల్‌వాడిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. జనరల్ ఫండ్ ద్వారా ప్రతీ డివిజన్‌కు 10లక్షల రూపాయలు మంజూరు చేశామన్నారు. అర్బన్ నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా తగిన నిధులు మంజూరు చేయాలని ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. నగర అభివృద్ధికి వంద కోట్ల ప్రత్యేక నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గెలిచి ఏడాది అవుతున్నా.. ఎమ్మెల్యేగా తనకు రావాల్సిన నియోజకవర్గ అభివృద్ధి నిధులు రాలేదన్నారు. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ కార్పొరేటర్ సుక్కమధు, 17వ డివిజన్ కార్పొరేటర్ మాయావర్ సవిత, 35వ డివిజన్ కార్పొరేటర్ ఎర్రం సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిపై ఫిర్యాదు

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): నగరంలోని శంకర్‌భవన్ పాఠశాలలో విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న ఉపాధ్యాయుడు మల్లేశంపై జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏఐఎస్‌ఏ జిల్లా కార్యదర్శి జ్వాలా మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈనెల 27న ప్రస్తుతం ఉన్న ప్రధానోపాధ్యాయుడు ఉద్యోగ విరమణ చేస్తున్నాడని తానే తర్వాత ఇంచార్జి హెడ్‌మాస్టర్‌ను అని ఉపాధ్యాయుడు మల్లేశం విద్యార్థుల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తున్నాడని ఫిర్యాదు చేశారు. ఉపాధ్యాయుడి ఆగడాలు భరించలేక విద్యార్థినిలు ఇబ్బందులు పడుతూ ఇతర స్కూళ్లకు వెళ్తున్నారని తెలిపారు. కాళ్లు చేతులు విరగ్గొట్టి క్లాస్‌రూమ్‌లో పడేస్తానని విద్యార్థినులను బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆయనపై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ ఏసీ విజయ్‌భాస్కర్‌కు ఫిర్యాదు చేశారు.

వన్యప్రాణులను వేటాడితే కేసులు నమోదు చేస్తాం

● బాసర జోన్ సీసీఎఫ్ శర్వానంద్

ఇందల్వాయి, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఇందల్వాయి రేంజ్ పరిధిలో అటవీ జంతువులను ఎవరైనా వేటాడి చంపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బాసర జోన్ సీసీఎఫ్ శర్మానంద్ అన్నారు. మంగళవారం మండలంలోని అన్సాన్‌పల్లి, ధర్పల్లి అటవీ ప్రాంతంలో వేసవి కాలంలో సోలార్ సిస్టమ్ ద్వారా వన్యప్రాణులకు అందించే నీటి వసతిని ఆయన తనిఖీ చేశారు. అన్సాన్‌పల్లి, ధర్పల్లి అటవీ ప్రాంతంలో ప్లాంటేషన్‌లో పెరుగుతున్న మొక్కలను పరిశీలించారు. అటవీ సంపదను ప్రతి ఒక్కరు కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అడవిలో చెట్లను కొట్టిన, అడవి భూములను దున్నినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్‌వో వికాస్ మీనన్, ఫారెస్టు రేంజ్ అధికారి రవిమోహన్‌భట్, బీట్ ఆఫీసర్లు ఉన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

ఖిల్లా, డిసెంబరు24(ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన నగరంలోని ఐదవటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. రాజీవ్‌గృహకల్పలో నివాసం ఉండే భరత్ కుటుంబకలహాలతో పాటు ఆర్థిక ఇబ్బందులు ఉండడం వల్ల రోజు ఇంటిలో గొడవలు జరిగేవి. దీంతో మనస్తాపానికి గురైన భరత్ ఇంటిలో ఎవరు లేనిది చూసి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న ఐదవ టౌన్ ఎస్‌ఐ గంగాధర్ ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విద్యా కమిషన్ ఛైర్మన్‌ను కలిసిన ట్రస్మా ప్రతినిధులు

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి ఆధ్వర్యంలో ఫీజు రెగ్యులేషన్‌పై హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశానికి ట్రస్మా ప్రతినిధులు హాజరయ్యారు. మంగళవారం డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ట్రస్మా చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్‌రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి జయసింహగౌడ్ తదితరులు పాల్గొన్నారు. 50 ఏళ్లలోపు ఫీజు ఉన్న బడ్జెట్ ప్రైవేటు పాఠశాలలు డీఆర్‌సీ ఆధీనంలోకి రాకూడదని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాఠశాలలను కేటగిరి వారీగా డివైడ్ చేయాలని కోరారు. అదేవిధంగా ప్రైవేటు పాఠశాల సిబ్బందికి ప్రభుత్వం హెల్త్‌కార్డులు ఇవ్వాలని కోరారు. నోటీసుబోర్డులో పొందుపర్చిన ఫీజులు కలెక్షన్ అయ్యే విధంగా రైట్ టూ ఫీజ్ కలెక్షన్ తీసుకురావాలని కోరారు.



అంగన్‌వాడీ సెంటర్ల తనిఖీ

ధర్పల్లి, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అంగన్‌వాడీ సెంటర్లను ఎంపీడీవో బాలకృష్ణ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిలువ ఉంచిన వంట సామగ్రిని, రికార్డులను పరిశీలించారు. చిన్నారులకు అందించే పౌష్టికాహారంలో రాజీపడవద్దన్నారు. కుల్లిన గుడ్లు, పురుగులతో ఉన్న బియ్యాన్ని చిన్నారులకు పెట్టవద్దన్నారు. నాణ్యమైన వంటకాలను వండి విద్యార్థులకు ఇవ్వాలని సూచించారు. గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించే విషయంలో టీచర్లు రాజీపడవద్దన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. రికార్డుల ప్రకారం సెంటర్లలో వంట సరుకులు ఉండాలని ఎంపీడీవో సూచించారు.

చికెన్ ధరలు



రకం	: లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	: రూ.180	రూ.265	రూ. 285
వెన్‌కాబ్(కిలో)	: రూ.185	రూ.270	రూ. 290



బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.78800	రూ.72700	రూ.930

సినిమా గైడ్ నిజామాబాద్



పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : పుష్ప-2 (11.15, 6.10)
: ముఫాసా (ఇంగ్లీష్ 3డి) (3.20)
: బారోజ్ (తెలుగు 3డి) (10.15)
స్క్రీన్-2 : ముఫాసా (తెలుగు 3డి) (10.30, 1.20, 7.30)
: బారోజ్ (తెలుగు 3డి) (4.10)
: పుష్ప-2 (10.20)
స్క్రీన్-3 : బేబిజాన్ (హిందీ) (11.35, 7.10, 10.40)
: పుష్ప-2 (3.05)
స్క్రీన్-4 : శ్రీకాకుళం షేర్‌లాక్‌హోమ్స్ (10.30, 1.15, 8.05) : పుష్ప-2 (4.00) : యుఐ (10.50)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : బచ్చలమల్లి (10.30)
: శ్రీకాకుళం షేర్‌లాక్‌హోమ్స్ (1.30)
: బేబిజాన్ (హిందీ) (4.05)
: పుష్ప-2 (7.00)
: యుఐ (10.35)
స్క్రీన్-2 : యుఐ (1.10)
: పుష్ప-2 (4.00)
: బేబిజాన్ (హిందీ) (7.35)
: శ్రీకాకుళం షేర్‌లాక్‌హోమ్స్ (10.20)
స్క్రీన్-3 : ముఫాసా (తెలుగు 3డి) (11.00, 5.00, 7.35)
: పుష్ప-2 (1.20, 10.00)

దేవి: బచ్చలమల్లి (11.00, 2.00, 6.00, 9.00)
నటరాజ్ : బేబిజాన్ (హిందీ) (11.00, 2.00, 6.00, 9.00)
విజయ్ : పుష్ప-2 (10.00, 2.00, 6.00, 10.00)
లలితామహల్: యుఐ (11.15, 2.15)
: విడుదల-2 (6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్